# చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించండి



బూత్ కమిటీ సమావేశంలో పాల్గొని పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

- కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన మంత్రి కేటీఆర్
- సికింద్రాబాద్‌లో సనత్‌నగర్ నియోజకవర్గ బూత్‌స్థాయి కమిటీ సమావేశం
- పాల్గొన్న మంత్రి తలసాని

బేగంపేట్ నవంబర్ 13: హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ప్రజల ముందుకు తీసుకువెళ్లి వివరించాలని మంత్రి కేటీఆర్ సూచించారు. సోమవారం సికింద్రాబాద్ మహబూబ్ కళాశాల ఎస్వీ ఐటీ ప్రాంగణంలో సనత్‌నగర్ నియోజవర్గం బీఆర్‌ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యుల సమావేశం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని బీఆర్‌ఎస్ నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ముందుగా ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మంత్రి, బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్‌యాదవ్ ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా చేపట్టిన ఓటరు నమోదు, పోలింగ్ స్లిప్‌ల పంపిణీ నూతన టెక్నాలజీని ఉపయోగించి అభ్యర్థి గుర్తు ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ చేస్తున్న ఎన్నికల ప్రచారం ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ చేస్తున్న ప్రచారం తీరును మంత్రి కేటీఆర్‌కు వివరించారు. నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన సాయికిరణ్‌యాదవ్‌ను మంత్రి కేటీఆర్ అభినందించారు. ఈ సంధర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం తో పాటు హైదరాబాద్ నగరంలో జరిగిన అభివృద్ధిని, జరగబోయే అభివృద్ధిని ఓటర్లకు తప్పకుండా వివరించాలని సూచించారు.

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ.. మంత్రి కేటీఆర్ ప్రోత్సాహం, సహకారంతో హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి సాధించి దేశంలోనే ముఖ్య నగరాల్లో ఒకటిగా హైదరాబాద్‌ను నిలిపారని అన్నారు. నగరంలో ఎస్ఎన్‌డీపీ కార్యక్రమంతో నాలాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసుకొని ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని అన్నారు. గడిచిన 50 ఏళ్లలో జరగని అభివృద్ధి తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేసి చూపించామని చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు ఏ అవసరం వచ్చినా, ఏ ఇబ్బంది కలిగినా తమకు పెద్ద దిక్కుగా శ్రీనివాస్‌యాదవ్ ఉన్నారనే భరోసాను కల్పించామన్న విషయాన్ని గుర్తు చేశారు. 32 సంవత్సరాల నుంచి రాజకీయాలలో ఉన్నప్పటికీ పార్టీకి పార్టీ నాయకత్వానికి, విధి విధానాలకు కట్టుబడి అంకితాభావంతో పని చేస్తున్నామని అన్నారు. తమపై ఉన్న నమ్మకంతో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందగా ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, కార్పొరేటర్‌లు కొలన్ లక్ష్మి, టి మహేశ్వరి, హేమలతా, మాజీ కార్పొరేటర్‌లు అరుణగౌడ్, ఉప్పల తరుణి, శేషుకుమారి, ఆకుల రూప, కిరణ్మయి, నాయకులు పవన్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



యాప్ ద్వారా చేస్తున్న వివరాలను
మంత్రి కేటీర్‌ఆర్‌కు వివరిస్తున్న మంత్రి తలసాని, సాయికిరణ్‌యాదవ్

**చిత్రపటం బహూకరణ..**

సికింద్రాదాబాద్ ఎస్వీఐటీ ఆడిటోరియంలో సోమవారం జరిగిన పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కేటీఆర్‌కు పద్మారావునగర్ బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జి గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ భారీ చిత్ర పటాన్ని అందజేశారు. కేటీఆర్ గొప్ప తనాన్ని పని తీరును కీర్తిస్తూ హైదరాబాద్ నగర అభివృద్ధిని వివరించేలా ప్రత్యేకంగా చేయించిన చిత్ర పటాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి కేటీర్‌కు అందజేశారు.



కేటీఆర్‌కు చిత్రపటాన్ని అందజేస్తున్న మంత్రి తలసాని, గుర్రం పవన్‌కుమార్‌గౌడ్





బీఆర్‌ఎస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కేటీఆర్

## మంచి నాయకత్వంతో భయాందోళనలు దూరం

- మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్





జెక్‌కాలనీలో జరిగిన ఆత్మీయ సభతో
మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్, నవంబర్ 13: తెలంగాణ ఏర్పడిన తరువాత చోటు చేసుకున్న అభివృద్ధిని ప్రామాణికంగా తీసకుంటే.. దేశంలోనే అత్యుత్తమ నగరాల్లో ఒకటిగా హైదరాబాద్ భాసిల్లుతోందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇక్కడ సెటిలర్లు హైదరాబాద్ నగరంలో దినదిన గండంగా కాలం వెళ్లదీయాల్సి ఉంటుందని, కరెంట్, నీటి లభ్యత లేకుండా పోతుందని, శాంతి భద్రతల సమస్యలతో తెలంగాణ ఎంత మాత్రం నివాసయోగ్యం కాకుండా పోతుందంటూ అప్పట్లో అధికార పక్షం చేస్తూ వచ్చిన సత్యదూరమైన ప్రచారాన్ని సీఎం కేసీఆర్ తనదైన తీరుతో అందరి భయాలను పటాపంచలు చేశారన్నారు. గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో నగరంతో పాటు శివారు ప్రాంతాలు అభివృద్ధి చెందిన తీరు చూస్తుంటే చక్కటి విజన్ ఉన్న నాయకుని చేతుల్లో రాష్ట్రం ఎంత భద్రంగా ఉంటుందో సీఎంగా కేసీఆర్ తన పని తీరుతో చాటారన్నారు. సనత్‌నగర్ డివిజన్ జెక్‌కాలనీ నివాసితులు, కాలనీ మహిళా ఫెడరేషన్ ప్రతినిధులు సనత్‌నగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో ఏర్పాటు చేసిన ఆత్మీయ సభకు ఆయన విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. సనత్‌నగర్ జెక్‌కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని, నగరంలో చెప్పుకోదగ్గ కాలనీల్లో ఒకటిగా జెక్‌కాలనీ మంచి పేరుగడించిందన్నారు. ఇక్కడి నివాసితుల అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ, మంచినీటి వ్యవస్థలను ఆధునీకరించడంతో పాటు సీసీ రోడ్లు, పార్కుల అభివృద్ధితో కాలనీకి చక్కటి వాతావరణాన్ని కల్పించినట్టు తెలిపారు. అయితే కొన్ని సమస్యలున్నాయని, వాటిని కూడా రాబోయేరోజుల్లో పరిష్కరించుకందామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డితో పాటు కాలనీ ప్రతినిధులు డాక్టర్ వై.వి. రాఘవయ్య, శ్రీహరి, సుబ్బరాజు, సురేశ్ చౌదరి, విశ్వనాథరాజు, అనంతరెడ్డి, మల్లారెడ్డి, సురేశ్‌గౌడ్, సుమ, రమ, నాగమణి, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

### తలసానికి మద్దతుగా ప్రచారం..



బోయిగూడలోని సెయింట్ జాన్ మరియా వియాన్నే చర్చి వద్ద క్రైస్తవులను బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే హేమలత కలిశారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. చర్చి ఇన్‌చార్జి జయరాజ్, విజయ్‌పాల్, బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జీ బాల్‌రాజ్ యాదవ్, కృష్ణ ముదిరాజ్, జగదీశ్ గౌడ్, రవీందర్, నాయకులు కే లక్ష్మిపతి, రజాక్, రాజేందర్, కుమార్‌యాదవ్, అబ్బాస్, నాగభూశణం పాల్గొన్నారు. –బన్సీలాల్‌పేట్



మైనారిటీల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారని, అందుకే ముస్లిమ్‌లందరూ బీఆర్‌ఎస్‌కే మద్దతు ఇస్తున్నారని బన్సీలాల్‌పేట్ డివిజన్ మైనారిటీ నాయకులు అన్నారు. సోమవారం ఎం.ఎ. ఫహీమ్, ఎం.ఎ. రజాక్, షేక్ జావెద్‌లు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో అద్భుతంగా ఉన్నదని శాదీముబారక్‌ను రూ.రెండు లక్షలకు పెంచడం లాంటి అంశాలను అందరికీ వివరిస్తున్నామని తెలిపారు. మంత్రి తలసానిని ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు.
– బన్సీలాల్‌పేట్, నవంబర్ 13

# భూగర్భ కేబుల్ వ్యవస్థతో..తొలగిన హైటెన్షన్

బేగంపేట్ / అమీర్‌పేట్, నవంబర్ 13 : ఎప్పుడు కరంటు షాక్ కొట్టి ఎవరు చనిపోతారో తెలియని పరిస్థితి. మూడు దశాబ్ధాలుగా ఇదే పరిస్థితి ఎవరు పట్టించున్న పాపాన పోలేదు. దాదాపు 50 ఏండ్ల క్రితం ఏర్పడిన సనత్‌నగర్ సుబాష్‌నగర్ బస్తీ అది. అంతకు ముందే నుంచే బస్తీ మీదుగా హైటెన్షన్ విద్యుత్ తీగలు వెళ్తుండేవి. పెరుగుతున్న జనాభాతో కాలక్రమంలో ఇండ్లు కాగా భవనాలుగా మారాయి. అయితే అప్పటికే ఆ ఇండ్ల మీదుగా హైటెన్షన్ తీగలు ఉండడంతో సమస్య వచ్చి పడింది. కొన్ని భవంతుల నిర్మాణ సమయాల్లో, కొన్ని సందర్భాల్లో ఇంటిపై ఆరేసిన బట్టలు తీస్తుండే సమయంలో, కొన్ని సందర్భాల్లో పిల్లలు తీగలకు చుట్టుకున్న పతంగులను తొలగిస్తూ.. ఇటువంటి అనేక కారణాలతో పదుల సంఖ్యలో బస్తీవాసులు మృత్యువాత పడ్డారు. దీంతో మా ఈ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపాలని బస్తీ వాసుల అభ్యర్థన అరణ్య రోదనగా మారింది.

**తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక..**

తలసాని శ్రీనివాస్‌యాదవ్ 2014లో సనత్‌నగర్ నుండి పోటీ చేశారు. తన ప్రచార కార్యక్రమంలో భాగంగా సుభాష్‌నగర్‌లో పర్యటనకు వచ్చి బస్తీలో నెలకొన్న వాస్తవ పరిస్థితిని చూసి చలించిపోయారు. తాను గెలిచిన వెంటనే సుభాష్‌నగర్ హైటెన్షన్ విద్యుత్ తీగల సమస్యను పరిష్కరిస్తానని అక్కడి బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచిన కొద్ది రోజుల్లోనే బస్తీ పర్యటనకు వచ్చిన తాను... ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీ గుర్తుందని, తప్పకుండా మీ సమస్యను పరిష్కరిస్తానంటూ హామీ ఇచ్చి వెళ్లారు. సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి కోట్లాది నిధులు వెచ్చించి సుభాష్‌నగర్, బీకేగూడ ఎల్‌ఐజీ వంటి కాలనీలు సహా అందరికీ ఒకే సారి ఉపశమనం కలిగించేలా భూగర్భ కేబుల్ వ్యస్తను నేర్పాటు చేయించారు. మూడున్నర దశాబ్దాల పాటు ఎదుర్కొన్న ఈ సమస్యకు తలసాని శ్రీనివాస్‌యాదవ్ పరిష్కారాన్ని చూపారు. సుభాష్‌నగర్‌లో ఇప్పుడు విద్యుత్ తీగల మరణాలు లేవు.. నిశ్చింతగా భవనాలకు పై అంతస్తుల నిర్మాణాలు కూడా స్వేచ్ఛగా సాగుతున్నాయి.